సాక్షి ఒడిశా

బుధవారం । 15 । ఫిబ్రవరి । 2023

సేవా పేపరుమిల్లుపై చర్చ

జయపురం: పట్టణానికి సమీపంలోని సేవా పేపరు మిల్లు సమస్యలపై గత 2రోజులుగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో చర్చలు జరిగాయి. ఇందులో భాగంగా సంఘం జిల్లా నాయకులు ప్రమోద్‌కుమార్ మహంతి, ఉత్తమకుమార్ నాయక్ ఉద్యోగులకు బకాయి పడిన వేతనాలు, పీఎఫ్ సొమ్ములు తిరగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త యాజమాన్యం తీరుపై నిరసన వ్యక్తం చేశారు.



దేశ సంరక్షణే ధ్యేయం

- 8లో



రక్తమోడిన దారులు

- 8లో

న్యూస్‌రీల్

సత్య మహరాణాకు అంతర్జాతీయ పురస్కారం



స్వీకరించిన పురస్కారంతో సైకతశిల్పి సత్య మహరాణా

బరంపురం: నగరంలోని నీలకంఠనగర్‌కు చెందిన ప్రఖ్యాత సైకతశిల్పి సత్యనారాయణ మహరాణాకు అరుదైన గౌరవం లభించింది. ఈనెల 11న తెలంగాణాలోని హైదరాబద్ పొట్టి శ్రీరాముల తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఉత్సవాల్లో మోఎండ్ ఫౌండేషన్ నుంచి అంతర్జాతీయ తారక పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నగర ప్రముఖులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనను మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు.

రబి నందోకు గుండె ఆపరేషన్!



విశాఖపట్నం ఆస్పత్రిలో అల్పాహారం తింటున్న రబి నారాయణ నందో

జయపురం: కొరాపుట్ జిల్లాకు చెందిన బీజేడీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి రబినారాయణ నందోకు గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స జరిగినట్లు సమాచారం. సోమవారం అస్వస్థతకు గురైన ఆయనను.. ముందుగా జయపురం జిల్లా అస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో విశాఖపట్నం లోని ప్రైవేటు ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకు వెళ్లారు. నందో భార్య ఇందిరా, కుమారుడు ఆదిత్య, కొంతమంది బీజేడీ నేతలు వెంట ఉన్నారు. ఈ మేరకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు శస్త్రచికిత్స చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

94లీటర్ల విదేశీ మద్యం స్వాధీనం



పట్టుబడిన విదేశీ మద్యంతో నిందితులు

బరంపురం: కొందమాల్ జిల్లా నుంచి ఘుచ్చపడా ఘాటీ మీదుగా గంజాం జిల్లా బంజీనగర్ వైపు కారులో అక్రమంగా తరలిస్తున్న విదేశీ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 94లీటర్ల విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఐఐసీ అధికారి మనోజ్‌కుమార్ పుజారి మంగళవారం తెలిపారు. దీనికి సంబంధించి పిరింగియా పంచాయతీకి చెందిన సాదీన్ సాహు, సాంబు బెహరాను అరెస్ట్ చేశామన్నారు.

ఆదివాసీలుగా గుర్తింపునకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న మోహన్ నాయక్

జయపురం: అవిభక్త కొరాపుట్ జిల్లాల్లో నివాసిస్తున్న గౌధ సాంప్రదాయకులను ఆదివాసీలుగా గుర్తించేందుకు ఉద్యమించాలని జిల్లా యాదవ సమాజ్ నిర్ణయించింది. ఈ మేరకు జయపురం యాదవ భవనంలో కొరాపుట్ జిల్లా యాదవ(గౌధ) సమాజ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. బులు గౌడ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మదన మోహన్ నాయక్, నవరంగపూర్ అధ్యక్షుడు జ్యోతిరంజన్ కంశా, మల్కనగిరి అధ్యక్షుడు పరమేశ్వర పాత్రో, రాష్ట్ర సమాజ్ కార్యదర్శి అమిత్ నాయక్ మాట్లాడారు. ఈ సందర్భంగా యాదవ ప్రజల సమస్యలపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందించడంతో పాటు కొరాపుట్‌లో లక్ష మందితో సభ నిర్వహించేందుకు తీర్మానించారు. సమావేశంలో సభ్యులు జగన్నాథ్ మహంకుడొ, మాధవ గౌడ, త్రినాథ్ మహంకుడో, కృష్ణ గౌధ, సింధు గౌలారి, అర్జున హంతాల్, గోవర్ధన భైరాగి, ఘెను పంగి, రామ మహంకుడొ తదితరులు పాల్గొన్నారు.

● మూనాళ్ల ముచ్చట..



మల్కన్‌గిరి జిల్లా మత్తిలి సమితి టెమురుపల్లి పంచాయతీ కోడిఖజోడి గ్రామానికి రాకపోకల నిమిత్తం పంట కాలువపై రాష్ట్రప్రభుత్వం వంతెన నిర్మించింది. అయితే ప్రారంభించిన ఏడాదికే వంతెన కూలిపోయింది. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతోనే ఇలా జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేపమే దీనికి కారణమని, వర్షాల సీజన్‌లో ఇబ్బందులు షరా మామూలేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే నూతన వంతెన నిర్మించాలని వారంతా కోరుతున్నారు.

- మల్కన్‌గిరి

● సర్పం.. హల్‌చల్



కొరాపుట్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ నివాసం సమీపంలో ఉన్న విష్ణు ఆలయంలో మంగళవారం భారీ నాగుపాము హల్‌చల్ చేసింది. దీంతో భక్తులు భయభ్రాంతులతో బయటకు పరుగులు తీశారు. ఆలయం అంతా కలియ తిరిగిన సర్పం.. ఒకచోట పడగ విప్పి నిలిచిపోయింది. భక్తులు ఎంత కేకలు వేసినా బయటకు రాలేదు. కొందరు యువకులు పళ్లెంలో పాలు పోసినా, కదల్లేదు. చివరకు స్నేక్ హెల్ప్‌లైన్ సిబ్బందికి సమాచారం అందించి, వారి సాయంతో సర్పాన్ని సురక్షితంగా సమీప అటవీ ప్రాంతంలో వదలి పెట్టారు.

- కొరాపుట్

● చైతన్య ర్యాలీ..



గజపతి జిల్లా రాయఘడ బ్లాక్‌లోని జిరంగో, నువాగడ బ్లాక్ పరిధి ఖోజురిపద, ఆర్.ఉదయగిరి బ్లాక్‌కు చెందిన తబార్‌సింగి గ్రామాల్లో ఈనెల 15నుంచి ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నారు. పీహెచ్‌సీ, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల ఆధ్వర్యంలో చేపట్టనున్న శిబిరాలపై తబార్‌సింగి, జిరంగో గ్రామాల్లో విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ మేరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. రక్తహీనత, మధుమేహం, హృద్రోగం పరీక్షలు జరగనున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీడీఎంఓ డాక్టర్ ప్రదీప్‌కుమార్ పాత్రో తెలిపారు.

- పర్లాకిమిడి

భారతమాలకు బంధనాలు



భారతమాల ప్రాజెక్టు పనులను అడ్డుకుంటున్న నిర్వాసితులు

● వివిధ ప్రాంతాల్లో నిర్మాణాలను అడ్డుకున్న నిర్వాసితులు

కొరాపుట్:

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారతమాల రోడ్డు నిర్మాణ ప్రాజెక్టులోలో బంధనాలు ఏర్పడ్డాయి. కొరాపుట్ జిల్లాలోని కొరాపుట్, దశమంతపూర్ సమితులలో వివిధ ప్రాంతాల్లో నిర్వాసితులు పనులను అడ్డుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం నుంచి ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్ వరకు 6 లైన్లతో ఎకనామిక్ కారిడర్ నిర్మాణానికి రూ.20వేల కోట్ల వ్యయంతో కేంద్రం ఈ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ రాష్ట్రాల్లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను కలుపుతూ ఆయా ప్రాంతాల అభివృద్ధికి యోచిస్తోంది. రాష్ట్రంలోని కొరాపుట్, నవరంగ్‌పూర్ జిల్లాలు మాత్రమే దీని పరిధిలోకి రాగా, భూ సేకరణలో ఇప్పటికే నిర్వాసితులకు పరిహారాలు అందజేశారు. అయితే కొరాపుట్, దశమంత్‌పూర్ సమితులలో 20 గ్రామాల ప్రజలు 10 డిమాండ్లతో గత కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. భూ పరిహారాలు పెంచాలని, ప్రతి నిర్వాసిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, జీవనోపాధి కోసం ప్రత్యేక స్వయం ప్రతిపత్తి ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే వరకు పనులు ముందుకు సాగనివ్వమని గత ఏడాది కాలంగా బొడపుట్, బంసగుడ, హత్తిముండ, బల్లాపుట్, ఖిలపాదర్, బొడగుడ, మజ్జిగుడ, డొలిఅంబో తదితర గ్రామాల పరిధిలో నిర్మాణాలను అడ్డుకున్నారు. సిబ్బందితో తమకు శత్రుత్వం లేదని, స్వచ్ఛందంగా పనులు నిలిపి వేయాలని సూచించడంతో పనికి వచ్చిన వారు మౌనంగా వెనుతిరిగారు. మరోవైపు నిర్వాసితులతో ఒక బృందం కొరాపుట్ జిల్లా కేంద్రానికి చేరుకొని.. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, సదర్ పోలీస్ స్టేషన్లలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. దీంతో దాదాపు 20కిలోమీటర్ల పరిధిలో పనులు నిలిచి పోయాయి.



కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

426 కిలోల గంజాయి స్వాధీనం



రాయగడ: గంజాయితో పోలీసులకు పట్టుబడిన నిందితులు

● ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

కొరాపుట్: వేర్వేరు జిల్లాల్లో పోలీసులు నిర్వహించిన దాడుల్లో 426 కిలోల గంజాయి పట్టుబడింది. ఇందులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, పరారైన వారి కోసం గాలిస్తున్నారు. కొరాపుట్ జిల్లాకు సంబంధించిన వివరాలను సునాబెడ ఎస్‌డీపీఓ మనోజ్‌కుమార్ బెహరా మంగళవారం వెల్లడించారు. అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందనే సమాచారంతో సిమిలిగుడ ఎస్ఐ దీపక్‌కుమార్ బారిక్ నేతృత్వంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. దమంజోడి జంక్షన్ సమీపం బెహారాగుడ క్రషర్ వైపు వస్తున్న కొందరు వ్యక్తుల పోలీసులను గమనించిన వాహనాన్ని వదలి పరారయ్యారు. పరిశీలించగా, అందులో 276 కిలోల గంజాయి పట్టుబడింది. దీనిని పాడువా నుంచి తీసుకు వస్తున్నట్లు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. సరుకు, వాహనాన్ని సీజ్ చేసి, పరారైన వారి కోసం గాలిస్తున్నారు.

రూ.7.50 లక్షల విలువైన..

రాయగడ: జిల్లాలోని బిసంకటక్ మా మర్కమా కూడలిలో సోమవారం రాత్రి నిర్వహించిన వాహన తనిఖీల్లో సుమారు 1.50 క్వింటాళ్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి మహారాష్ట్రాకు చెందిన అజయ్ బహుసాబ్ (21), గజపతి జిల్లాకు చెందిన అమ్రిత్‌చంద్ మల్లి(22)ను అరెస్ట్ చేశారు. పట్టుబడిన సరుకు విలువ సుమారు రూ.7.50 లక్షలు ఉంటుందని వెల్లడించారు. నిందితుల నుంచి 2 సెల్‌ఫోన్లతో పాటు రూ.2,700ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. నిందితులను మంగళవారం కోర్టుకు హాజరు పరిచారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌డీపీఓ మనోజ్‌కుమార్



పర్లాకిమిడి: గంజాయితో పట్టుబడిన అంబులెన్స్

అంబులెన్స్‌లో గంజాయి స్వాధీనం

పర్లాకిమిడి: గజపతి జిల్లా చంద్రగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని దడిఅంబో గ్రామం సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా తిరుగాడుతున్న అంబులెన్స్‌ను తనిఖీ చేశారు. అందులో 10కిలోల గంజాయి పట్టుబడగా.. డ్రైవర్, రోగిని అదుపులోకి తీసుకున్నారు. సరుకు ఎక్కడి నుంచి తీసుకు వస్తున్నారు? నిందితుల వివరాలు తెలియాల్సి ఉంది.

వైద్య సేవలపై ఆమ్‌ఆద్మీ ఆందోళన



ఆస్పత్రి సూపరింటెండెంట్ సీతారాంతో మాట్లాడుతున్న ఆమ్‌ఆద్మీ కార్యకర్తలు

కొరాపుట్: జిల్లా కేంద్రంలోని సాహిద్ లక్ష్మణ్ నాయక్ వైద్య కళాశాలలో సేవలపై ఆమ్‌ఆద్మీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలు పలు వార్డులలో మంగళవారం పర్యటించారు. రోగులతో సంభాషించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో అపరిశుభ్రత, సేవల్లో లోపాలు, ఆధునిక యంత్రాలు పనిచేయక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం ఆందోళనకు దిగారు. కళాశాల సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీతారాం మహాపాత్రొతో చర్చలు జరిపారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీ కొరాపుట్ శాఖ కన్వీనర్ పీకే ఖోస్లా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రత.. ప్రభుత్వ బాధ్యత

● బిసంకటక్ క్రిస్టియన్ ఆస్పత్రిలో బీఎస్‌కేవై అమలు



బీఎస్‌కేవై ప్రారంభోత్సవంలో సుధీర్ దాస్, సీడీఎంఓ రౌత్రాయ్

రాయగడ: ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీనికి అనుగుణంగా అమలు చేసిన బిజూ స్వాస్థ్య పథకం(బీఎస్‌కేవై) ఎంతోమంది పేదలకు ఆశా దీపంగా మారిందని బిజూ స్వాస్థ్య యోజన రాష్ట్రశాఖ ముఖ్య సలహాదారుడు, బీజేడీ జిల్లా అధ్యక్షుడు సుధీర్‌దాస్ తెలిపారు. జిల్లాలోని బిసంకటక్ క్రిస్టియన్ ఆస్పత్రిలో బీఎస్‌కేవై సేవలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ ఆస్పత్రిలో ఈనెల 16నుంచి కార్డు ద్వారా ప్రజలకు ఉచితంగా మెరుగైన చికిత్స అందుతుందన్నారు. రాయగడ జిల్లాలో ఎంతోమంది ఆదివాసీలు, హరిజనులు నివసిస్తున్నారని, వారందరికీ ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న ఎన్నో పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్యవైద్యాధికారి డాక్టర్ లాల్‌మోహన్ రౌత్రాయ్, ఆస్పత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ జానీ, బీడీఓ సదాశివ నాయక్, సమితి అధ్యక్షుడు జగన్నాథ నుంద్రుక పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పూజలు



మాట్లాడుతున్న ఎంపీ రమేష్ మాఝి



తల్లిదండ్రులకు పూజ చేస్తున్న విద్యార్థులు

కొరాపుట్: నవరంగ్‌పూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ పట్టణంలోని దండకారణ్య ఆదర్శ విద్యాలయంలో మంగళవారం తల్లిదండ్రులకు పూజలు నిర్వహించారు. నవరంగ్‌పూర్ వెంపీ రమేష్‌చంద్ర మాఝి మాట్లాడుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పలు సూచనలు అందించారు. పిల్లలను సరైన మార్గంలో పెంచినప్పుడు వారి ప్రయోజికులుగా మారుతారన్నారు. అలాగే విద్యార్థులు కూడా తల్లిదండ్రులను తొలి దేవుళ్లగా భావించాలని తెలిపారు. అనంతరం పిల్లలు తమ తల్లిదండ్రులకు పాద పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో తిరువీధి ఉత్సవం



పల్లకిలో భక్తులకు దర్శనమిస్తున్న అయ్యప్పస్వామి

పర్లాకిమిడి: పట్టణంలోని డోలా ట్యాంకు రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి ముండూరు రాజేంద్ర ఆచారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు తిరువీధి ఉత్సవం వైభవంగా చేపట్టారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు అప్పలరాజు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి

● అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే నారాయణరావు



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ఈఓ రమాంచల్ ఖమారీ, పక్కన ఎమ్మెల్యే నారాయణరావు

పర్లాకిమిడి: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యమివ్వాలని పర్లాకిమిడి ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహంహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యనిర్వాహన అధికారి రమాంచల్ ఖమారీ సమావేశానికి అధ్యక్షత వహించగా, ఐటీడీఏ పీఓ ఫాల్గుణి మాఝి, డీఈఓ ప్రదోష్‌కుమార్ నాయక్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులకు విడుదలవుతున్న నిధులు ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు ప్రభావితం కాకుండా సక్రమంగా ఖర్చు పెట్టాలని ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు ఈ సందర్భంగా కోరారు. పర్లాకిమిడి అసెంబ్లీ నియోజకవర్గంలో గుమ్మా, కాశీనగర్, గుసాని సమితిలో మండల స్థాయిలో రోడ్లు, చెరువులు, హైమాస్ట్ విద్యుత్ దీపాలు, గొట్టపు బావులు, కల్యాణ మండపాలు వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే వినతుల విషయంలో పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు. కాగా, ఈ సమావేశానికి మోహానా ఎమ్మెల్యే దాశరథి గమాంగో హాజరు కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

క్లుప్తంగా

రైలు దిగుతూ జారిపడి యువకుడు మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో మంగళవారం జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. గంజాం జిల్లా తుంబాగడ గ్రామానికి చెందిన పింటూ నాయక్ (28) అతని స్నేహితుడితో కలిసి తిరుపతి- సంత్రాగచ్చి వెళ్తున్న రైలును చెన్నై స్టేషన్ వద్ద ఎక్కాడు. అయితే ఇచ్ఛాపురం స్టేషన్ నుంచి తమ స్వగ్రామం దగ్గర కావడంతో రైలు మెల్లగా కదులుతున్న సమయంలో స్నేహితుడు సురక్షితంగా దుకాడు. పింటూ నాయక్ కుడా అదే తరహాలో దిగేందుకు ప్రయత్నించగా జారిపడి మృతిచెందాడు. ఇతనికి ఆరు నెలల క్రితమై వివాహమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్సై ఎస్‌కే షరీఫ్ తెలిపారు.

క్యాంపస్ నియామకాలపై ప్రత్యేక దృష్టి


వర్చువల్ సదస్సులో పాల్గొన్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అడ్డయ్య

ఎచ్చెర్ల క్యాంపస్: కళాశాలల్లో క్యాంపస్ డ్రైవ్‌ల ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు ప్రాధాన్యమివ్వనున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య అన్నారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్లతో ఉన్నత విద్యామండలి మంగళవారం నిర్వహించిన వర్చువల్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్రో సహకారంతో డిగ్రీ విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్‌ల ఎంపికలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. బీఎస్సీ, బీసీఏ డిగ్రీ కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యార్థులతో సమానంగా క్యాంపస్ ఎంపికల్లో ప్యాకేజీలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు సైతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విషయ పరిజ్ఞానంతో ముందుకు సాగాలన్నారు. ఉపాధి లక్ష్యంగా ఇంటర్నషిప్ పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

యువతిని కబళించిన కిడ్నీవ్యాధి


పూజిత(ఫైల్)

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బైపల్లి గ్రామానికి చెందిన దుమ్ము పూజిత(19) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. ఈమెకు కిడ్నీ సమస్య ఉన్నట్లు ఐదు నెలల కిందట బయటపడింది. మృతురాలి తండ్రి దుమ్ము పాపారావు కొన్నాళ్ల కిందట కిడ్నీ వ్యాధితోనే మృతి చెందగా తల్లి రోహిణి రోజువారి కూలీ పనులు చేసుకుంటూ పూజితను ఇంటర్మీడియెట్ వరకు చదివించింది. పూజితకు సోదరుడు తేజేశ్వరరావు ఉన్నారు. యువతి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

బొడ్డపాడులో గడ్డికుప్ప దగ్ధం


కాలిపోయిన గడ్డి

పలాస: పలాస మండలం బొడ్డపాడులో మంగళవారం సుమారు రూ.40 వేలు విలువైన వరి గడ్డి కుప్ప దగ్ధమైంది. గ్రామానికి చెందిన బొడ్డు బారికయ్య తన పశువుల కోసం ఇటీవలే గడ్డిని కొనుగోలు తోటలో భద్రపరిచాడు. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే గడ్డికుప్పను తగలబెట్టారని బారికయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలిసిన వెంటనే కాశీబుగ్గ అగ్నిమాపక సిబ్బంది వచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే పూర్తిగా గడ్డి కాలిపోయింది.

రేషన్ సరఫరా చేయలేదని ఫిర్యాదు

టెక్కలి: నందిగాం మండలం హరిదాసుపురం రేషన్ డిపో పరిధిలో రెండు నెలలుగా రేషన్ ఇవ్వలేదంటూ గ్రామానికి చెందిన కె.భాగ్యలక్ష్మి, బి.యమున, జి.శ్రావణి తదితరులు మంగళవారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి ఫిర్యాదు చేశారు. సుమారు 65 రేషన్ కార్డుదారుల నుంచి వేలిముద్రలు వేసుకుని బియ్యం ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం అర్బన్: జిల్లాలోని శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోలు, టెక్కలి, పలాస తదితర ఆర్టీసీ బస్ డిపోలకు హెచ్‌ఎస్‌డీ ఆయిల్ సరఫరా చేసేందుకు జిల్లాలోని ఆసక్తిగల హెచ్‌ఎస్‌డీ ఆయిల్ బంక్ యజమానుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ దరఖాస్తులను ఈ నెల 14 నుంచి 20 వరకూ శ్రీకాకుళం 1, 2 డిపోలు, టెక్కలి, పలాస తదితర డిపో మేనేజర్‌ల కార్యాలయాల్లో లభిస్తాయని పేర్కొన్నారు.

రక్తమోడిన దారులు

- వేర్వేరు ప్రమాదాల్లో 46మందికి తీవ్ర గాయాలు
- ఇద్దరి మృతి, నలుగురి పరిస్థితి ఆందోళనకరం


రాయగడ: బొల్తాపడి ఉన్న ట్రాక్టర్ వద్ద గుమిగూడిన స్థానికులు


కళింగా ఘాటీ లోయలో చెట్టుని ఢీకొట్టి ఉన్న బస్సు

బరంపురం: రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాలో చోటు చేసుకున్న ప్రమాదాలు ఇద్దరిని బలి తీసుకున్నాయి. ఈ ఘటనల్లో 46మందికి తీవ్రా గాయాలు కాగా, నలుగురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే... కొందమాల్ జిల్లా ఫుల్బాణి పట్టణం నుంచి బరంపురం వస్తున్న ప్రైవేటు బస్సు మంగళవారం సాయంత్రం తప్తపాణి ఘాటీలో అదుపు తప్పి, చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 40మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గంజాం ఎస్పీ బ్రజేష్‌కుమార్ రాయ్, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక, ఓడ్రాప్ బృందం సాయంతో లోయలో చిక్కుకున్న క్షతగ్రాతులను బయటకు తీసి, తొలుత దిగపండి ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య సేవలందించిన డాక్టర్లు.. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ముగ్గురిని బరంపురం ఎంకేసీజీ మెడికల్ కళాశాల ఆస్పత్రికి రిఫర్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

మల్కన్‌గిరి: జిల్లాలోని మత్తిలి సమితి కర్తాన్‌పల్లి పంచాయతీ పండి గ్రామం వద్ద జరిగిని రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. మత్తిలి సమితి తెంతులిగుమ్మ గ్రామానికి చెందిన వద్దకు నర్సింహ పుజారి(50), లైఖాన్ భుమియా(27) బైక్‌పై కొరాపుట్ జిల్లా బైపరిగూడ సమితి రామగిరి పంచాయతీ పూజరిపుట్‌కు వెళ్లారు. భుమియా పెదనాన్న ఇటీవల మృతిచెందగా, పెద్ద కర్మ నిమిత్తం బంధువులకు తెలియజేశారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదావశాతు బైక్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఇరువురికీ తీవ్ర గాయలు కాగా, మత్తిలి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీనిపై కేసు నమోదు చేసిన ఐఐసీ రస్మి రంజన్ కుమార్, మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు బుధవారం అందిస్తామని తెలిపారు.

దుమ్మాగుడ ఘాటీలో ట్రాక్టర్ బోల్తా

రాయగడ: పట్టణానికి సమీపంలోని దుమ్మాగుడ ఘాటీ మలుపు వద్ద ట్రాక్టర్ బొల్తాపడిన దుర్ఘటనలో ఐదుగురు శ్రామికులకు తీవ్రగాలయ్యాయి. చెక్కగుడ, మర్రిగుడ గ్రామాలకు చెందిన కూలీలు సమీపంలోని ఒడపపతిగుడ గ్రామంలో పనుల నిమిత్తం ట్రాక్టర్ ట్రాలీలో కూర్చుని దుమ్మాగుడకు బయలుదేరారు. ఘాటీ మలుపు వద్ద వాహనం వద్ద అదుపు తప్పి, లోయలోకి పడిపోయింది. అయితే ప్రమాదాన్ని ముందే పసిగట్టిన డ్రైవర్ ముందుగానే ట్రాక్టర్ నుంచి కిందకు దూకి, ప్రాణాలు కాపాడుకోవడం తోపాటు అక్కడి నుంచి పరారయ్యాడు. ట్రాలీలో ఉన్న బుగులి తాడింగి(23), మర్రిగుడ గ్రామానికి చెందిన డబులి మండంగి(32), జామి మండంగి(24) ట్రాక్టర్‌తో సహా లోయలోకి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న దుమ్మాగుడ గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని, క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇందులో డబులి మండంగి పరిస్థితి విషమంగా ఉండటంతో కొరాపుట్ లోని సహీద్ లక్ష్మణ్ నాయక్ ఆస్పత్రికి వైద్యులు రిఫర్ చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమయంలో ట్రాక్టర్‌లో సుమారు 15మంది ఉన్నట్లు సమాచారం.



రాయగడ: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు


మల్కన్‌గిరి: మత్తిలి ఆరోగ్య కేంద్రంలో నర్సింహ పూజారి మృతదేహం

వార్డెన్ దూషించడంతో ఆత్మహత్యాయత్నం..


చిత్రకొండ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

మల్కన్‌గిరి: జిల్లా చిత్రకొండ సమితి కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ వసతి గృహం విద్యార్థిని సోమవారం కడుపు నొప్పి రావడంతో తన తండ్రితో కలిసి ఇంటికి వెళ్లేందుకు వార్డెన్ అనుమతి కోరింది. అయితే వార్డెన్ కులం పేరుతో అసభ్యకరంగా దూషించడంతో విద్యార్థిని మనస్థాపానికి గురైంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఫినాయిల్ తాగి, ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన తోటి విద్యార్థులు.. వెంటనే చిత్రకొండ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు జ్యోతి ప్రకాష్.. ప్రాణాపాయం లేదని తెలిపారు. దీనిపై పోలీసులకు సమాచారం అందించారు.

దేశ సంరక్షణే ధ్యేయం



రక్తదానం చేస్తున్న జవాన్లు

- సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ సంజయ్ రౌత్

రాయగడ: దేశ సంరక్షణే ధ్యేయంగా జవాన్లు సరిహద్దుల్లో సేవలందిస్తున్నారని రాయగడ లోని సీఆర్‌పీఎఫ్ రెండో బెటాలియన్ కమాండెంట్ సంజయ్ రౌత్ అన్నారు. స్థానిక అబ్దుల్ కలామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలాజీ మందిరం సమీపంలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పుల్వామా దాడిలో ప్రాణాలర్పించిన జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలకు తెగించి, నిస్వార్థంగా సేవలు అందిస్తున్న జవాన్లు రక్తదానం వంటి ప్రజాసేవ కార్యక్రమాల్లో పాల్గోవడం అభినందనీయమన్నారు. ఇందులో 35మంది జవాన్లు రక్తదానం చేయగా, స్థానిక యువకులు కూడా స్వచ్ఛందంగా పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో అబ్దుల్‌కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి.రాజేష్, జవాన్లు పాల్గొన్నారు.

వీరులకు వందనాలు..

పర్లాకిమిడి: నాలుగేళ్ల క్రితం కశ్మీర్ లోని పుల్వామా జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 40మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు కాశీనగర్ బ్లాక్ రాణిపేట గ్రామంలో యువకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెంగం సూర్యారావు, నాయకులు పిన్నింటి కిరణ్‌కుమార్, శివ, పవన్, మౌళీ, వల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న కమాండెంట్ రౌత్


పర్లాకిమిడి: రాణిపేటలో జవాన్లకు నివాళులర్పిస్తున్న యువకులు

వేషాలు 'గావు'.. ఆచారాలు



పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పద్మనాభపురంలో మంగళవారం నిర్వహించిన గావు సంబరంలో జానపదం ఝల్లుమంది. ఈ పండగను కొన్ని కుటుంబాల వారు కలిపి నిర్వహించుకునే సంప్రదాయం అనాదిగా ఉంది. పండగ నిర్వహిస్తున్న వారి ఇంటిలో ఒకరు ఆడపిల్ల వేషం కట్టుకుని నృత్యం చేస్తారు కూడా. తప్పెటగుళ్ల దరువులతో ఈ పండగ దద్దరిల్లింది.
– కాశీబుగ్గ

ఉత్తరాంధ్ర పట్టభద్రులు 2,87,258 మంది

మహారాణిపేట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను ప్రకటించారు. తుది ఓటర్ల నమోదు కార్యక్రమం సోమవారంతో ముగియగా.. మంగళవారం నాటికి ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో 2,87,258 మంది ఓటర్లు ఉన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీకు వచ్చే నెల 13న ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం 2,87,258 మంది ఓటర్లలో పురుషులు 1,80,891, మహిళలు 1,06,329, ట్రాన్స్‌జెండర్లు(టీజీ) 38 మంది ఉన్నారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాలో 52196 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 36,361 మంది, మహిళలు 15,830 మంది, ట్రాన్స్‌జెండర్లు ఐదుగురు ఉన్నారు.

స్విమ్మింగ్ పోటీల్లో దరహాస్‌కు మూడు పతకాలు


పతకాలతో దరహాస్

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్‌గేమ్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో సిక్కోలు కుర్రాడు వేమకోటి దనుష్య దరహాస్ సత్తాచాటాడు. కృష్ణా జిల్లా ఈడుపుగల్లు వేదికగా ఈ నెల 11, 12 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో బంగారు పతకం, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో కాంస్యం, 200 మీటర్ల ఐఎం విభాగంలో కాంస్య పతకాలు సాధించి శభాష్ అనిపించాడు. శ్రీకాకుళంలోని శ్రీచైతన్య ఐఐటీ క్యాంపస్‌లో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న దరహాస్ పతకాలతో రాణించడం పట్ల శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం పి.నర్సునాయుడు, డీన్ మురళీధర్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, తదితరులు అభినందించారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

టెక్కలి రూరల్: మండలంలోని గూడెం గ్రామానికి చెందిన కొర్లాన చిన్నబాబు భార్య సుమిత్ర (24) ఈ నెల 5వ తేదీ రాత్రి ఇంట్లో వంటచేస్తూ ప్రమాదవపుశాత్తు నిప్పంటుకుని గాయపడింది. ఈ ఘటనలో చిన్నబాబుకు సైతం గాయాలు కావడంతో ఇద్దరినీ టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. సుమిత్ర పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం ముందుగా శ్రీకాకుళం రిమ్స్‌కు అక్కడి నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మంగళవారం మృతదేహానికి శవపంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

టెక్కలి రూరల్: మండలంలోని అక్కవరం సమీపంలో జాతీయ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బండి సిమ్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. సారవకోట మండలం కిడిగి గ్రామానికి చెందిన సిమ్మయ్య టెక్కలిలో ఒక పండ్ల వ్యాపారి వద్ద పనిచేస్తూ తిర్లంగిలో యజమాని ఇంటి వద్దనే నివాసముంటున్నాడు. మంగళవారం పనులు ముగించుకుని తిర్లంగి వెళ్లేందుకు అక్కవరం వద్ద జాతీయ రహదారి దాటుతుండగా శ్రీకాకుళం నుంచి పలాస వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

మార్కెట్లోకి సరికొత్త 'హీరో జూమ్ 110'



జూమ్ 110 స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గూడేన సోమేశ్వరరావు తదితరులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ) : దేశంలోనే నంబర్ వన్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ మార్కెట్‌లోకి సరికొత్తగా జూమ్ 110 పేరిట స్కూటర్‌ను విడుదల చేసింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని డేఅండ్ నైట్ కూడలి వద్ద ఉన్న వరం హీరో సెంటర్‌లో ప్రముఖ వైద్యులు గూడేన సోమేశ్వరరావు, సామాజిక వ్యాపారవేత్త నటుకుల మోహన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై హీరో సెంటర్ అధినేత అంధవరపు ప్రసాద్ సమక్షంలో స్కూటర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ టీవీఎస్ జూపిటర్, హోండా యాక్టివా వంటి స్కూటర్లతో జూమ్ 110 పోటీపడనుందని చెప్పారు. మూడు వేరియంట్లలో (ఎల్ఎక్స్, వీఎక్స్, జెడ్ఎక్స్) అందుబాటులో ఉంటుందన్నారు. డాక్టర్ సోమేశ్వరరావు మాట్లాడుతూ బ్లూటూత్ కనెక్టివిటీ, టెలీస్కోపిక్ సస్పెన్షన్, ఫ్రంట్ డిస్క్ బ్రేక్, ఆకర్షణీయ డిజైన్లలో ప్రత్యేకంగా జూమ్ నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహనరావు, ఎం.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

16 కిలోల గంజాయి స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ఇచ్ఛాపురం: ఒడిశా రాష్ట్రం బరంపురం నుంచి ద్విచక్ర వాహనంపై అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ మంగళవారం ఇద్దరు వ్యక్తులు ఇచ్ఛాపురం పోలీసులకు పట్టుబడ్డారు. ఇచ్ఛాపురం సీఐ ఆర్‌ఈసీహెచ్ ప్రసాద్ మంగళవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. బరంపురం నుంచి బైక్‌పై సంతోష్‌కుమార్ మహంతి, కైలాష్ చంద్ర బెహరాలు ప్లాస్టిక్ సంచిలో గంజాయిని ఇచ్ఛాపురం సమీపంలో పురుషోత్తపురానికి చెందిన రెయ్యి నరసింహులుకు విక్రయిస్తుండగా పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు. గంజాయి 16 కిలోలు ఉందని, దీని విలువ సుమారు రూ.64,000 వరకు ఉంటుందని అంచనా వేశారు. ఘటనకు సంబంధించి బైక్ తోపాటు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ కె.గోవిందరావు పాల్గొన్నారు.

జీఓ 110 అమలుపై హర్షం


వీసీ వెంకటరావును కలిసిన బోధన సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: జీఓ 110 ప్రకారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో వేతనాలు ఖరారు చేసి అమలుచేయడంతో కాంట్రాక్ట్ బోధన సిబ్బంది మంగళవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీఓ 110 అమలు వల్ల భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయని, మెరుగైన వేతనాలు లభిస్తాయని వీసీ చెప్పారు. ప్రభుత్వ జీవో అధ్యయనానికి నిపుణులతో కూడిన కమిటీ వేసి వేతనాలు ఖరారు చేశామన్నారు. ప్రస్తుతం రూ. 57700 గరిష్ట వేతనం లభిస్తుందన్నారు. విశ్వవిద్యాలయంలో 78 కాంట్రాక్టు బోధన సిబ్బంది ఉండగా, 70 మందికి కొత్త జీఓ వల్ల ప్రయోజనం చేకూరిందని చెప్పారు. కొందరికి మాత్రం నిబంధనలు వల్ల వేతనం తగ్గిందని, భవిష్యత్తులో ఏటా పెంపు వల్ల వారికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పాత వేతనాలు కావాలంటే 110 జీవీ ప్రయోజనాలు వర్తించబోవని స్పష్టం చేశారు. అర్హత, అనుభవం, డాక్టరేట్, నెట్, స్లెట్ వంటి అర్హతలు ప్రామాణికంగా వేతనాలు ఖరారు చేసినట్లు చెప్పారు. మరోవైపు వర్సిటీలో సీఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు పొందుతున్న వారందరికీ ఏపీ ఎఫ్ఆర్ఎస్ యాప్ అమలు చేయనున్నట్లు వీసీ తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు, ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, ఈ నేపథ్యంలో బోధకులు పరిశోధనలు, జర్నల్స్ పబ్లికేషన్స్‌కు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులు, ఉపాధి కోర్సులు ప్రారంభిస్తామని చెప్పారు.

25, 26 తేదీల్లో కార్మిక సంఘాల మహాసభలు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ సభ్యులు

శ్రీకాకుళం రూరల్: భారతీయ కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) 9వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 25, 26 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు సంఘ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కృష్ణవేణి తెలిపారు. ఈ మేరకు మంగళవారం తంగివానిపేటలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు అప్పలరాజు, అప్పారావు, చిన్నారావు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సెపక్‌తక్రా జిల్లా జట్ల ఎంపిక రేపు

విజయనగరం: రాష్ట్రస్థాయిలో జరగనున్న స్కూల్‌గేమ్స్ సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొన బోయే జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఈనెల 16న నిర్వహించనున్నట్లు జిల్లా స్కూ ల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్వీ రమణ మంగళవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి నగరంలోని వీటీ అగ్ర హారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఎంపిక పోటీల్లో అండర్-14,17 విభాగాల్లో బాల బాలికలు పాల్గొనేందుకు అర్హులుగా పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో జరిగే ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరి చిన క్రీడాకారులను త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని తెలి పారు. అర్హత, ఆసక్తి గల క్రీడాకారులు ఎం పిక పోటీల్లో పాల్గొనవచ్చని, మరిన్ని వివరా లకు ఫోన్ 9441306097 నంబర్‌ను సంప్ర దించాలని సూచించారు.

23 నుంచి అండర్-14 క్రికెట్ పోటీలు

రాష్ట్రస్థాయిలో జరగబోయే అండర్-14 బా లుర క్రికెట్ పోటీల నిర్వహణ తేదీల్లో మా ర్పులు జరిగినట్లు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడ రేషన్ కార్యదర్శి ఎల్వీ రమణ తెలి పారు. తాజా సమాచారం మేరకు ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు అంతర్ జిల్లాల పోటీలు జరుగుతాయని, ఇప్పటికే నిర్వ హించిన జిల్లా స్థాయి ఎంపికల్లో అర్హత సాధించిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేం దుకు సిద్ధం కావాలని సూచించారు. అలాగే ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు విశాఖలో అండర్-11,14,17,19 కేటగి రీల్లో రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలు నిర్వ హించేందుకు రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయించినట్లు వివరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భోగాపురం: రోడ్డు ప్రమాదంలో గాయప డిన విశాఖపట్నానికి చెందిన బమ్మిడి సత్తి రాజు(32) తగరపువలస ఎన్‌ఆర్‌ఐ ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్సై కృ ష్ణమూర్తి తెలిపారు. మృతుని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశాపట్నానికి చెందిన బమ్మిడి సత్తిరాజు అసరవిల్లి సూర్యనారాయణమూర్తిని దర్శిం చుకునేందుకు తన భార్య, ఇద్దరు పిల్లలను తీసుకుని ద్విచక్రవాహనంపై సోమవారం ఉదయం బయల్దేరాడు. మార్గమధ్యంలో లింగాలవలస చేరుకునేసరికి కుక్క అడ్డం రావడంతో అదుపుతప్పి బైక్ డివైడర్‌ను ఢీకొట్టడంతో కుటుంబసభ్యులం తా తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రు లను అంబులెన్స్‌లో తగరపువలస ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సత్తిరాజు మృతిచెందాడు. మృ తుని తమ్ముడు సింహాద్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

కాలిపోయిన వృద్ధురాలు..

వీరఘట్టం: మండలంలోని కంబర గ్రామం లో ఈనెల 12న తన ఇంటిలో జరిగిన అగ్ని ప్రమాదంలో శరీరం మొత్తం పూర్తిగా కాలి పోయిన వృద్ధురాలు సఖినాన చిన్నమ్మడు (70) పార్వతీపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై ఎం.హరికృష్ణ మంగళవారం తెలిపారు. ఇం టిలో వంట చేస్తుండగా గ్యాస్ పొయ్యిపై నుంచి వచ్చి మంట చీర అంచును తాకడం తో ప్రమాదం జరిగిందన్నారు. ఆమె భర్త స్వామినాయుడు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి,పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని ఎస్సై చెప్పారు.

చెరువులో పడి మరొకరు..

విజయనగరం క్రైమ్: స్థానిక అయ్యన్నపేట గ్రామం బీసీ కాలనీకి చెందిన వంగర మహంకాళి (38) చెరువులో పడి మంగ ళవారం మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. కార్పెంటర్ పనులకు వెళ్తూ, మద్యానికి బానిసైన మహంకాళిని మద్యం తాగవద్దని భార్య అంజలి వారిస్తుండడంతో ఇద్దరి మధ్య నిత్యం తగాదాలయ్యేవి. సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతం లో టిఫిన్ కోసం వెళ్తానని చెప్పి ఇంటి నుం చి బయటకు వెళ్లిన మహంకాళి తిరిగి ఇంటికి చేరలేదు. మంగళవారం అయ్యన్నపేట శివారు ప్రాంతంలో ఉన్న అయ్యన్నకోనే రులో చనిపోయి తేలాడు. మద్యం మత్తులో స్నానానికి కోనేరులో దిగి ప్రమాదవశాత్తు మృతిచెంది ఉండవచ్చని భావిస్తున్నారు. ఫిర్యాదు మేరకు ఎస్సై భాస్కర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు పైడిరాజు



పైడిరాజు

సాలూరు: అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు సాలూరు మండలంలోని మామిడి పల్లి గ్రామానికి చెందిన పైడిరాజు అర్హత సాధించారు. ఈ నెల10 నుంచి 12వ తేదీ వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రం మిడ్నాపూర్‌లో జరిగిన 400, 800, 1500 మీటర్ల రన్నింగ్‌లో మూడు విభాగాల్లో బంగారుపతకం, రిలేలో వెండి పతకం కైవసం చేసుకుని ఈ ఏడాది జూన్‌లో శ్రీలంకలో జరగబోయే మాస్టర్స్ అథ్లె టిక్స్ పోటీలకు అర్హత సాధించారు. ఆమె విశాఖపట్నం గీతం డెంటల్ హాస్పిటల్‌లో ఏఎన్‌ఎమ్‌గా పనిచేస్తూ మరోవైపు అథ్లెటి క్స్‌లో రాణిస్తున్నారు.

మన్యంలో వన్‌ధన వికాసం

- పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో 87 వన్‌ధన్ కేంద్రాలు
- జిల్లాలో 26,100 మంది గిరిజనులకు ఆర్థిక ఊతం
- గిరిజన నరుకుల ప్రాసెసింగ్, మార్కెట్ చేయడంతో ఆర్థిక ప్రగతి



వన్‌ధన్ వికాస్ కేంద్రాల్లో గిరిజనులకు శిక్షణ

మన్యంలో లభించే అటవీ ఉత్పత్తులకు మైదాన ప్రాంతాల్లో గిరాకీ ఉంటుంది. దీనిని వనధన్ వికాస కేంద్రాలు అంది పుచ్చుకుంటున్నాయి. గిరిజన ఉత్ప త్తులను సేకరించి, ప్రాసెసింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తు న్నాయి. ఆర్థికంగా ఎదు గుతున్నాయి.



పుట్టగొడుగుల తయారీ కేంద్రం

ప్రాసెసింగ్ యూనిట్లు ఇలా..

ఉత్పత్తి	ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లు
చింతపండు	08
పసుపు	02
చిరుధాన్యాలు	02
జీడిపప్పు	02

(అదనంగా 06 జీడి పప్పు ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూని ట్లు, 2 అగరబత్తీల తయారీ కేంద్రాలు, 2 పుట్ట గొడుగుల తయారీ కేంద్రాలు అందుబాటు లోకి రానున్నాయి.)

జిల్లా పరిధిలో వన్‌ధన్ వికాస్ కేంద్రాలు ఇలా

మండలం	మొదటి విడత	రెండవ విడత
పార్వతీపురం	3	3
కొమరాడ	5	3
గుమ్మలక్ష్మీపురం	4	3
జియ్యమ్మవలస	4	3
కురుపాం	4	3
మక్కువ	4	2
పాచిపెంట	5	2
సాలూరు	3	3
భామిని	1	5
సీతంపేట	7	20

అదనపు ఆదాయార్జనే లక్ష్యం



గిరిజనులు పం డిస్తున్న అటవీ ఫలసాయానికి అదనపు ఆదాయం పొం దేందుకు వన్‌ధన్ వికాస కేంద్రాలు దోహదపడుతున్నాయి. గిరిజనులకు అటవీ ఉత్పత్తుల ప్రాసెసింగ్, ప్యాకిం గ్, మార్కెటింగ్‌పై ఇచ్చిన శిక్షణ సత్ఫలి తాలిస్తోంది. నాణ్యమైన గిరిజన ఉత్ప త్తులు నేరుగా వినియోగదారుల వద్దకు చేరుతున్నాయి.
– వై.సత్యంనాయుడు, ఏపీడీ, డీఆర్‌డీ ఎ, పార్వతీపురం మన్యం జిల్లా

పనితీరు ఇలా...

పార్వతీపురం మన్యం జిల్లాలో మొదటి విడతగా 40 వన్‌ధన్ వికాస్ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటికోసం రూ.3.75 కోట్లను కేటాయించిం ది. రెండవ విడతలో మరో 47 కేంద్రాలకు రూ. 15లక్షల చొప్పున రూ.7.05 కోట్లను మంజూరు చేసింది. ఇప్పటివరకు రెండు విడతల్లో 300 టన్నుల చింతపండు, 50 టన్నుల చిరుధాన్యాలను వికాస్ కేంద్రాల ద్వారా అమ్మకాలు సాగాయి. 87 కేంద్రాల ద్వారా 26,100 మంది గిరిజనులు లబ్ధిపొందుతు న్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

ఇటీవల పుట్టగొడుగుల పెంపకంపై 40 మంది గిరి జన మహిళలకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ముడిసరుకును అందజేసి పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. మార్కెట్ సదు పాయం కల్పిస్తున్నారు. రానున్న రోజుల్లో హాట్ బజార్ల ద్వారా విక్రయాలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



గిరిజన ప్రాంతాల్లో సేకరిస్తున్న గిరిజన ఉత్పత్తులు

పార్వతీపురంటౌన్: దశాబ్దాల కిందటి వరకు గిరి జనులు దళారుల దోపిడీకి గురయ్యేవారు. అటవీ ఉత్పత్తులను చౌకగా దళారులకు అప్పగించేవారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మోసం చేయడమే వృత్తిగా దళారులు ఎంచుకునే వారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్‌ధన్ వికాస కేం ద్రాలు దళారుల మోసాలకు చెక్‌పెట్టాయి. గిరిజ నుల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయి. ఆరు గాలం శ్రమించి సాగుచేసిన, సేకరించిన అటవీ ఫల సాయాలను వ్యాపారులకు విక్రయించకుండా గిరిజ నులే నేరుగా అమ్మకాలు జరిపి ఆర్థికాభివృద్ధి చెం దేలా చేయడమే వన్‌ధన్ వికాస కేంద్రాల ముఖ్య ఉద్దేశం. ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్‌పై గిరిజన మహిళలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. యంత్రాలను సమకూర్చుకునేందుకు ట్రైఫెడ్ (ట్రైబల్ కార్పొరేటివ్ మార్కెటింగ్ డెవలప్ మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) కింద నిధులు సమకూర్చుతోంది. ఒక్కో కేంద్రానికి రూ.15లక్షల చొప్పున మంజూరు చేసింది. ఇప్పుడు మన్యంలో 87 వన్‌ధన్ కేంద్రాలు ప్రగతిపథంలో నడుస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతోంది. గిరి జన మహిళలకు స్థానికంగా ఉపాధి దొరుకుతోంది.

పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం: చదవాలన్న ఇష్టం లేని ఓ ఇంటర్మీడియట్ విద్యార్థిని పురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసింది. మంగళవారం జరిగిన ఈ సంఘటనపై పార్వతీపురం ఔట్‌పోస్టు పోలీసులు తెలిపిన వివరా లిలా ఉన్నాయి. కొమరాడ మండలం మసిమండ గ్రామానికి చెందిన టి.అరుణ కొమరాడలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్‌మీడియట్ చదువు తోంది. ఆమెకు చదవాలని లేకపోవడం, జ్ఞా పకశక్తి తక్కువగా ఉండడం తదితర కారణాలవల్ల చదువుపై ఆసక్తిలేకపోయినప్పటికీ తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల బలవంతంతో చదువుతోంది. తనకు చదువు ఇష్టం లేదని పదేపదే చెప్పినా కుటుంబసభ్యులు వినిపించుకోకపోవడంతో విరక్తి చెంది పురుగుమందు తాగేసింది. కుటుంబసభ్యు లు పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి చికిత్సకోసం తరలించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విజయనగరం క్రైమ్: పశ్చిమబెంగాల్‌లోని మిడ్నాపూర్ వెస్ట్, రాణిచౌక్ గ్రామానికి చెందిన పుణ్యబ్రత సమంత (20) అనే యువకుడు మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు అం దించిన వివరాలిలా ఉన్నాయి. బంగారు పనుల నిమిత్తం కొన్నేళ్లుగా విజ యనగరంలో పరపతివీధిలో తోటి మిత్రులతో కలిసి పణ్యబ్రత ఉంటున్నాడు. కొద్దిరోజులుగా ముభావంగా ఉన్నాడు. సోమవారం అర్ధరాత్రి 2 గంటల వరకూ అందరూ కలిసి పనిచేసి పడుకున్నారు. అయితే మంగళవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఇంటి యజమానురాలు మేడపైకి వెళ్లి చూసేసరికి పెంట్‌హౌస్‌లో రేకులషెడ్ ఇనుపగొట్టానికి తువ్వాలుతో ఉరివేసుకుని చనిపోయి ఉన్నాడు. కొం తకాలంగా తన బిడ్డ ప్రేమికురాలితో ఫోన్‌లో మాట్లాడడం, వారిద్దరి మధ్య వివాదం జరుగుతున్నట్లు మృతుని తల్లి సజల సమంత తెలిపారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటరావు తెలిపారు.

ఏనుగులదాడిలో వృద్ధుడి మృతి



మృతిచెందిన దేశీయనాయుడు

బలిజిపేట: మండ లంలోని చెల్లింపేట గ్రామంలో మంగళ వారం తెల్లవారు జామున ఏనుగులు దాడిచేయడంతో అడప దేశీయనాయు డు(70) మృతిచెం దాడు. గరుగుబిల్లి పరిసర ప్రాంతాల నుంచి మురగడాం, పి.చాకరాపల్లి మీదుగా ఏనుగుల గుంపు తెల్లవారుజామున చెల్లిం పేట చేరుకున్నాయి. అదే సమయంలో వృద్ధుడు బహిర్భూమికని గ్రామం శివారుకు రావడంతో ఏనుగుల గుంపు ఉన్నట్టు సమీపంలో ఉన్నవారు కేకలు వేశారు. అయితే అంతలోనే గుంపులో ఉన్న ఏనుగు వచ్చి వృద్ధుడిపై దాడి చేయగా అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు అవివాహితుడు. తన సోదరుడి కుటుంబతో కలిసి ఉంటున్నాడు. సోదరుడి పిల్లలే ఆధారం. దీనిపై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పార్వతీపురం టౌన్: ఏనుగు దాడిలో మృతి చెందిన బలిజిపేట మండలం చెల్లింపేట గ్రామానికి చెందిన అడపా దేశినాయుడు(70) కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో గల జిల్లా ఆస్పత్రి వద్ద మృతుని కుటుంబ సభ్యులను ఆయన పరామ ర్శించారు. విజయవాడ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జోగారావు విషయం తెలుసుకున్న వెంటనే పార్వతీ పురం చేరుకుని మార్చురీలో దేశినాయుడు మృతదే హాన్ని సందర్శించి సంఘటనకు సంబంధించిన విష యాలను తెలుసుకుని తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయం వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే జోగారావుతో పాటు ఆ గ్రామ సర్పంచ్ రంభ శ్రీనివాసరావు, జేసీఎస్ బలి జీపేట మండల కన్వీనర్ గంటేడ శ్రీరాములు నాయుడు, మండల నాయకులు, పెద్దలు జరిగిన ఘటనపై తీవ్రవిచారం వ్యక్తం చేస్తూ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి..



రవి మృతదేహం

బొబ్బిలి రూరల్: మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన కింతలి రవి(39) విద్యుత్‌షాక్‌తో సోమవారం రాత్రి మృతిచెందాడు. ఈ సంఘటనపై ఎస్సై చదలవాడ సత్యనారాయణ తెలిపిన వివ రాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎం.భారతి గ్రామంలో పేపర్‌ప్లేట్లు తయారుచేసే యంత్రం సోమవారం రాత్రి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తుల సహాయంతో లగేజీ వ్యాన్ నుంచి దించు తుండగా, విద్యుత్‌షాక్ తగిలి ముగ్గురు గాయప డగా, రవి మృతిచెందాడు. మృతదేహాన్ని బొబ్బిలి సీహెచ్‌సీకి తరలించి, మంగళవారం ఉదయం పోస్టు మార్టం నిర్వహించి, కుటుంబసభ్యులకు అప్పగిం చారు. ఫిర్యాదు మేరకు ఎస్సై చదలవాడ సత్యనారా యణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృ తుడు రవికి భార్య కనకమ్మ, కుమార్తెలు అఖిల, స్రవంతి ఉన్నారు.

20రోజులలో పెద్దకుమార్తె వివాహం

ఇదిలా ఉండగా మరో 20రోజులలో మృతుడు రవి పెద్దకుమార్తె వివాహం జరగాల్సి ఉంది. ఈ సమ యంలో కుటుంబపెద్ద మృతిచెందడంతో కుటుంబ సభ్యులు హృదయ విదారకంగా రోదిస్తున్నారు.

గ్రామస్తుల ఆందోళన

విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన రవి కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం ఉదయం గ్రామంలో ఆందోళన చేప ట్టారు. ఈ క్రమంలో రోడ్డుపై బస్సులు, వాహ నాలు నిలిచిపోవడంతో కొద్దిసేపు సమస్య తలెత్తిం ది. ఈదశలో అటువైపుగా వెళ్తున్న వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు శంబంగి వేణుగోపాలనాయుడు వారిని శాంతింపజేశారు. బాధితకుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. కాగా రవి కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించేలా ఎం.భారతిని గ్రామపెద్దలు బొద్దల సత్యనారాయ ణ,ఎంపీటీసీ సభ్యుడు రౌతు తిరుపతిరావు ఒప్పిం చారు. దీంతో వివాదం సద్దుమణిగింది.



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు



భక్తులతో నిండిన క్యూకాంప్లెక్స్‌లు

పోలమాంబ కటాక్షం కోసం..

- దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- మొక్కుబడుల చెల్లింపు
- వైభవంగా నాలుగో జాతర
- అమ్మవారి సేవలో డిప్యూటీ సీఎం సతీమణి రోజమ్మ



పోలమాంబ సేవలో డిప్యూటీ సీఎం సతీమణి రోజమ్మ

మక్కువ: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోల మాంబ అమ్మవారి నాలగవ జాతర మంగళ వారం వైభవంగా జరిగింది. అధికారుల అంచ నాలకు మించి భక్తులు తరలివచ్చారు. గోముఖి నదిలో పుణ్యస్నానాలాచరించి అమ్మవారిని దర్శించారు. మొక్కుబడులు చెల్లించారు. ఉదయం 9 గంటల నుంచి భక్తుల తాకిడి పెరి గింది. క్యూ కాంప్లెక్స్‌లు రద్దీగా మారాయి. చదురుగుడిలో పోలమాంబ అమ్మవారిని, వనం గుడిలోని పెదపోలమాంబ అమ్మవారిని దర్శిం చుకున్నారు. అక్కడి వేపచెట్టుకు పూజలు చేశారు. గోముఖి నది తీరంలోని తోటల్లో వం టలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. జాత రలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జర గకుండా సాలూరు సీఐ ధనంజయరావు, మక్కువ ఎస్ఐ జి.పైడిరాజు పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. జాతరలో సీఆర్‌పీఎఫ్ బలగాలు పహారాకా శాయి.



మొక్కులు చెల్లిస్తున్న మహిళా భక్తులు

అమ్మవారి సేవలో రాజన్నదొర సతీమణి...

శంబర పోలమాంబ అమ్మవారిని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర సతీమణి రోజమ్మ దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వి.రాధాకృష్ణ, ట్రస్టుబోర్డు చైర్మన్ పూడి దాలినాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ రోజమ్మకు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

కరాటే పోటీల్లో జిల్లాకు పతకాలు



కరాటే పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు

విజయనగరం: పట్టణానికి చెందిన పలువురు విద్యా ర్థులు అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్‌లో పత కాలు సాధించారు. ఈ మేరకు కరాటే కోచ్ కానూరు సంతోష్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పట్టణానికి చెందిన ఏడుగురు విద్యార్థులకు కుమిటీ, కాటా విభాగాలలో ఈ పతకాలు లభిం చినట్లు తెలిపారు. విశాఖలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు నిజీ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నాయుడు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన సీఎం కప్-2023 అంతర్జాతీయ కరాటే పోటీలలో ఈ పతకాలు సాధించారని చెప్పారు. కుమిటీ విభా గంలో విద్యార్థులు బి.శివ శ్రీ హర్ష సిల్వర్ పతకం, ఎస్.రుషికేశవకృష్ణ కాంస్య పతకం, పి.హేమంత్ కాంస్య పతకం, ఆర్.రుద్ర అగస్త్య కాంస్య పతకం సాధించారు. కాటా విభాగంలో బి.షణ్ముఖ శ్రీకర్ కాంస్య పతకం, ఎస్.చరణ్ కార్తికేయ కాంస్య పత కం, ఎస్.జితేంద్ర కాంస్య పతకం సాధించారు. అం తర్జాతీయ కరాటే పోటీలలో విజయనగరం చిన్నారులు పతకాలను సాధించడం పట్ల అసోసియే షన్ అధ్యక్షుడు కె.సుమన్, విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని పలు విద్యా, క్రీడా సంస్థల ప్రతిని ధులు హర్షం వ్యక్తం చేశారు.

జూడో పోటీల్లో జిల్లా విద్యార్థులకు పతకాల పంట



ముత్యాల వినీతకు బంగారు పతకం, సర్టిఫికెట్ అందజేస్తున్న ఉమేష్ కుమార్

రామభద్రపురం: విజయవాడలోని మాంటిస్సోరి ఇండోర్ హాల్‌లో ఈ నెల 11,12 తేదీలలో నిర్వహిం చిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో జిల్లా విద్యార్థులు పతకాల పండించినట్లు జూడో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొత్స రత్నకిశోర్ తెలిపారు. రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, క్యాడెట్ జూడో పోటీల్లో జిల్లా బాలుర జట్టు రెండు బంగారు పతకాలు, 4 రజత పతకాలు, 8 కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. అందులో కొట్టక్కి ఉన్నత పాఠశాలకు చెం దిన ముత్యాల వినీత, మేడపల్లి మోడల్ పాఠశాలకు చెందిన కె.శ్రావణిలు బంగారు పతకాలు సాధించగా సామిరెడ్డి రామలక్ష్మి(జెడ్పీహెచ్‌ఎస్, కొట్టక్కి), తూముల యశోద (ఏపీఎంఎస్ మేడపల్లి),గేదెల లక్ష్మణరావు (ఉన్నత పాఠశాల, ఆరికతోట), రజత పతకాలు సాధించారని తెలిపారు. అప్పికొండ శరత్ నాయుడు, మరిసి లావణ్య(ఉన్నత పాఠశాల కొట్ట క్కి), వంశీకృష్ణ(ఏఎస్‌డబ్ల్యూపాఠశాల,పీఎస్ బొడ్డ వలస), ఆరంగి యశస్విని, సీహెచ్ షర్మిల (కేజీబీవీ రామభద్రపురం), కారంగి విమల (ఉన్నత పాఠశాల కొట్టక్కి), టి వరలక్ష్మి (కేజీబీవీ బాడంగి) ఎ.ప్రేమ్‌కుమార్ (ఉన్నత పాఠశాల ఆరికతోట) కాం స్య పతకాలు సాధించారని వివరించారు. పతకాల సంఖ్యను బట్టి ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో జిల్లా రెండవ స్థానం సాధించినట్లు చెప్పారు. వారంతా జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికరయ్యారని, చెన్నైలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకుడు ఉమేష్‌కుమార్‌తో పాటు జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు మరి శర్ల రామారావు, చైర్మన్ ఆర్ వాసుదేవరావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యద ర్శులు నల్ల వెంకటనాయుడు, కె.సన్యాసినాయుడు తదితరులు అభినందించారు.

రోడ్డుపై గిరిజనుల బైఠాయింపు



ఆందోళన కారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరల్ కమర్, తహసీల్దార్ అప్పారావు

- 'ఆశ్రమ' నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థిని మృతిచెందినట్లు ఆరోపణ

భామిని: పూతికవలస గిరిజన ఆశ్రమ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతోనే పదవ తరగతి విద్యార్థిని కొండగొర్రి పవిత్ర(15) మృతి చెందింద ని, ఆరోపిస్తూ మండలంలోని ఇసుకగూడ సెం టర్‌లో ఏబీ రోడ్డుపై ఆదివాసీ గిరిజనులు బైఠా యించి మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సం దర్భంగా మూకుమ్మడిగా రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో ఏఎన్‌ఎం కూడా లేదని, సరైన వైద్యపరీక్షలు చేయించలేదని ఆరోపిం చారు. విద్యార్థి పవిత్ర మృతికి కారణమైన ఆశ్రమ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. మృతురాలు పవిత్ర తల్లి దండ్రులు దోకులగూడకు చెందిన కొండగొర్రి కేధార్, మయంతిలతో కలిసి ప్రజాసంఘాలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టి వాహన రాక పోకలను అడ్డుకున్నాయి.

శాంతిపజేసిన సబ్ కలెక్టర్

అదే రోడ్డులో ప్రయాణిస్తున్న పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్ కమర్‌ను గిరిజనులు అడ్డుకుని తమకు న్యాయం చేయాలని పట్టుపట్టారు. దీంతో ఆయన ఐటీడీఏ పీఓతో మాట్లాడి తగుచర్యలు తీసుకుం టామని సర్ది చెప్పడంతో ఆందోళన ముగించారు. ఇసుకగూడ, సన్నాయిగూడ, దోకులగూడ, కొత్త గూడ. నల్లరాయిగూడలకు చెందిన ఆదివాసీలు నిరసనలో పాల్గొన్నారు.